జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం | 25 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 5

## కనిగిరి గుట్టలను సందర్శించిన కలెక్టర్



**చంద్రుగొండ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)** అందమైన ప్రదేశం ఆహ్లాదకరమైన వాతావరణం పచ్చని చెట్లు కాలుష్యం లేని గాలి ఇలాంటి ప్రదేశాలు ఉంటే మానవుడు చాలా కాలం జీవిస్తాడు అలాంటి ప్రదేశాలలో ఒకటైన బెండలపాడు గ్రామంలోని కనిగిరి గుట్టలు చాలా ప్రసిద్ధిగాంచాయి త్వరలోనే ఈ కనిగిరిగుట్టలు పర్యాటక ప్రాంతంగా కనువిందు చేయనున్నాయి అలాంటి ప్రదేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రెండవసారి గుట్టలను సందర్శించారు ఉదయం నడకలో భాగంగా బెండలపాడు గ్రామస్తులతో కలిసి స్వచ్ఛమైన గాలిని వాతావరణాన్ని ఆస్వాదించారు వారితోపాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు మాలోత్ బొజ్యా నాయక్ దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్ బన్నె నాగరాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



### భవనం శిథిలావస్థ...

2 లో..

# ఉద్యోగులకు తప్పని అవస్థ...

● భద్రాచలం, ప్రజాజ్యోతి


- ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని పనులు...
- కాలం చెల్లిన భవనంతో కాలయాపన...
- ఇది భద్రాచలం తహసిల్దార్ కార్యాలయం పరిస్థితి

"ప్రభుత్వ శాఖలన్నిటిలోనూ కీలకమైనది రెవెన్యూ శాఖ... భూ సంబంధిత వ్యవహారాలతో పాటు, ఎటువంటి ధ్రువీకరణ పత్రాలు అందాలన్నా.... ఈ కార్యాలయం వైపు అడుగులు పడాల్సిందే.... కానీ భద్రాచలంలోని తహసిల్దార్ కార్యాలయంలోకి అడుగు పెట్టాలంటే భయంతో గుండెలు గుబేలు మంటున్నాయి.. ఏదో పనిమీద వెళ్లే సామాన్య ప్రజానీకం పడుతున్న ఇబ్బందే ఇది అయితే... ఎప్పుడు కూలుతుందో తెలియని భవనంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించే వారి పరిస్థితి మరీ దయనీయం....భద్రాచలం తహసిల్దార్ కార్యాలయం పరిస్థితి పై ప్రజాజ్యోతి అందిస్తున్న కథనం..."




# అనుమతి.. అవిఘ్నమస్తు..

- వినాయక మండపాలకు ఆన్లైన్ తప్పనిసరి
- వివరాల నమోదుకు పోలీస్ శాఖ ప్రత్యేక పోర్టల్
- నిర్వాహకుడి సమాచారం, మండపం వివరాలు నమోదు
- అన్ని శాఖల అధికారుల సమన్వయానికి దోహదం
- మూడు రోజుల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**భద్రాచలం,ఆగస్ట్ 24,ప్రజాజ్యోతి :** పూజల్లో మొదటి పూజలందుకునే వినాయకుడి నవ రాత్రి ఉత్సవాలు మరో మూడు ప్రారంభంకానున్నాయి. కాలనీవారంతా ఒక దగ్గరకు చేరి, కోలాటాలు,

మిగతా 2 లో...

## మావోయిస్టుల డంప్ స్వాధీనం



**చర్ల, ఆగష్టు 24: (ప్రజా జ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ లో నక్సల్ నిర్మూలన ఆపరేషన్ లో భాగంగా సుక్మా జిల్లాలోని క్యాంప్ మెట్టగూడ ప్రాంతంలోని కోయిమెంట కొండ గ్రామంలో నక్సలైట్లు పెద్ద మొత్తంలో దాచిపెట్టిన ఆయుధాలు, పేలుడు పదార్థాలు ఇనుప పదార్థాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. సీనియర్ అధికారుల ఆదేశాల మేరకు, 203 కోబ్రా కార్ప్స్, 241 బస్తర్ బెటాలియన్ సి ఆర్ పీ ఎఫ్ జిల్లా దళాల సంయుక్త బృందం శనివారం నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కోసం ఎరాపల్లి, కోయిమెంట,

మిగతా 2 లో...

## ప్రకృతిని కాపాడదాం, మట్టి గణపతులనే పూజిద్దాం...

5 లో..

భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



# అనుమతి.. అవిఘ్నమస్తు..

(మొదటి పేజీ తరువాయి...)

బతుకమ్మలు, నృత్యాలు, చిన్నారుల కేరింతలు ఇలా పలు రకాల కార్యక్రమాలతో నవరాత్రులను జరుపుకొనేందుకు చిన్న, పెద్ద తేడా లేకుండా సిద్ధమవుతున్నారు. నవరాత్రుల్లో ఎలాంటి ఘటనలు జరగకుండా, ఇబ్బందులు కలిగించేవి ఉంటే వెంటనే పరిష్కారం చేయడానికి పోలీస్ శాఖ ప్రత్యేక నజర్ పెట్టింది. దీనికి పోలీస్ శాఖ ప్రత్యేకంగా ఒక పోర్టల్ ను తయారు చేసింది. వినాయక మండపాలను ఆన్లైన్ నమోదు చేయడంతో నవరాత్రుల ప్రారంభోత్సవం నుంచి శోభాయాత్ర, నిమజ్జనం వరకు తదితర అంశాలను చాలా సులువుగా చేపట్టవచ్చని పోలీస్ శాఖ భావిస్తోంది. ఇలా పోలీస్ శాఖ అనుమతులే కాకుండా విద్యుత్, అగ్నిమాపక శాఖల నుంచి పొందిన అనుమతుల వివరాలను పోర్టల్లో లో పొందుపర్చాల్సి ఉంటుంది. ఇప్పటికే పోలీస్ శాఖ వారు ఆన్లైన్ విధానంపై పలుమార్లు నిర్వాహకులకు అవగాహన కల్పిస్తున్నారు.

### నమోదు చేసుకోవడం సులభం

తెలంగాణ పోలీస్ శాఖ రూపొందించిన http://https://police-portal.tspolice.gov.in వెబ్సైట్ లో లాగిన్ అవ్వగానే వెబ్ సైట్ లో అప్లికేషన్ కనిపిస్తుంది. అందులో మండపం ఏర్పాటు చేసే నిర్వాహకుడి పేరు, పూర్తి వివరాలు, మండపం ఏర్పాటు చేసే ప్రాంతం, అది ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుందనే వివరా లను మొదటి కాలంలో నమోదు చేయాల్సి ఉంటుంది.రెండో కాలమ్లో వినాయక మండపం వద్ద ఉండే ఐదుగురు సభ్యుల వివరాలు, వి నా యక నిమజ్జనం తేదీ, వాటి వివరాలు, రూట్ మ్యాప్ తదితర అంశా లను పొందుపర్చాలి.మూడో కాలమ్ లో వినాయక మండపం ఏర్పాటుకు స్థానికుల అనుమతి, విద్యుత్ శాఖ అధికారి, సౌండ్ సిస్టం అనుమతులు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తే వాటికి సంబంధించిన వివరా లను పొందుపర్చాలి. ఆన్లైన్ లో అన్ని వివరాలను నమోదు చేశాక, సబ్మిట్ చేస్తే అప్లికేషన్ పూర్తవుతుంది. పూర్తి చేసిన అప్లికేషన్ తోపాటు, విద్యుత్, పంచాయతీ , ఇతర కార్యక్రమ వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్లో ఇవ్వాలి. అన్ని వివరాలను పరిశీలించాక పోలీసులు అనుమతులను జారీ చేస్తారు.

### పోర్టల్ ముఖ్య ఉద్దేశం

పోలీస్ శాఖ ద్వారా చేపట్టిన ఆన్లైన్ విధానంతో అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొనే అవకాశం ఉం టుంది. దీంతో అన్నిశాఖల అధికా రులు సమన్వయంతో పనిచేసేం దుకు దోహదపడుతుంది. మండ పాల వద్ద మైకులను వాడే పద్ధతిని కూడా కంట్రోల్ చేసేందుకు సులువవుతుంది.

### మట్టి గణపతులను పూజించాలి

ప్రతి ఏటా రసాయనాలతో కూడిన వినాయకులను ఏర్పాటు చేయడంతో పర్యావరణ కాలుష్యం పెరిగిపోతుంది. పర్యావర ణం, కాలుష్యం పెరగకుండా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించాలని పర్యావరణ వేత్తలతోపాటు, పోలీస్, పంచాయతీ శాఖల అధికారులు కోరుతున్నారు. మట్టి వినాయకులను పూజించడం ద్వారా అవి వెంటనే నీటిలో కరిగిపోయి పర్యావరణానికి ఎలాంటి హాని కలిగించవని అధికారులు నిర్వాహకులను సూచిస్తున్నారు. మట్టి గణపతి -మహా గణపతి పేరుతో నిర్వాహకులు, ఇతర శాఖల అధికారులు విస్తృత ప్రచారం చేయాల్సిన బాధ్యత ఉందని పలువురు కోరుతున్నారు.

## అనుమతులు తీసుకోవాలి :

**విక్రాంత్ కుమార్ సింగ్ , ఎఎస్పీ, భద్రాచలం**



వినాయకుడి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ రూపొందించిన పోర్టల్లో నమోదు చేసుకోవాలి. అనుమతులు లేకుండా వినాయక మండపాలను ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటాం. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా, ప్రశాంతంగా నవరాత్రు లను జరుపుకొనేందుకు వీలుంటుంది.

# భవనం శిథిలావస్థ...
# ఉద్యోగులకు తప్పని అవస్థ...











**భద్రాచలం, ఆగస్టు 24,ప్రజాజ్యోతి :** నియోజకవర్గానికి కేంద్రంగా ఉన్న భద్రాచలం తహసీల్దార్ కార్యాలయం ఒకప్పుడు ఒక వెలుగు వెలిగింది. బ్రిటీష్ కాలంలో అప్పటి ప్రభుత్వం 1912వ సంవత్సరంలో నిర్మించిన పెంకుల భవనానికి 100 ఏళ్లు దాటింది. ప్రస్తుతం భవనం శిథిలావస్థకు చేరడంతో కూలిపోయే పరిస్థితిలో ఉన్న భవనంలోని గదులలో సిబ్బంది కార్యకలాపాలు నిర్వహించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రతిరోజు వందల సంఖ్యలో వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలు, దరఖాస్తుదారులు కూడా ఈ పరిస్థితి చూసి భయపడుతున్నారు. తమ సమస్యలు పరిష్కరించుకోవడానికి వస్తే ఎప్పుడు ఏ పెచ్చూడి పడుతుందో తెలియక బిక్కుబిక్కుమంటూ వచ్చిన దరఖాస్తుదారులు తమకు ప్రాణాపాయం పొంచి ఉందని ఆందోళన చెందుతున్నారు .మాకే ఇలా ఉంటె నిత్యం ఇక్కడే విధులు నిర్వహించే రెవిన్యూ ఉద్యోగుల పరిస్థితి ఏంటని వాపోతున్నారు . గతంలో భద్రాచలం లో ఐదు అంతస్తుల భవనం కూలి ఇద్దరు కూలీలు వారి ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయని స్థానికులు గుర్తు చేస్తున్నారు. అయినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు విమర్శిస్తున్నారు. ఏదైనా పెను ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి, శిథిలావస్థలో తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని వెంటనే మరమ్మత్తు చేయించాలని లేదా కొత్త భవనాన్ని నిర్మించాలని పట్టణ ప్రముఖులు, ప్రజలు కోరుతున్నారు. తహసీల్దార్ కార్యాలయం వంటి ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయం ఈ స్థితిలో ఉండటం దురదృష్టకరమని, దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే దృష్టి సారించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని మరమత్తులు చేపించాలి :

**మునిగేలా శివ ప్రశాంత్ ,పీడీఎస్యు రాష్ట్ర కమిటీ సభ్యులు**



ప్రభుత్వ శాఖలన్నిటిలోనూ కీలకమైనది రెవెన్యూ శాఖ భద్రాచలం తహసీల్దార్ కార్యాలయం శిథిలావస్థ కు చేరింది . గతంలో భద్రాచలం లో ఐదు అంతస్తుల భవనం కూలి ఇద్దరు కూలీలు వారి ప్రాణాలు కోల్పోయారు . ఇటువంటి సంఘటనలు పునావృతం కాకముందే శిథిలావస్థకు చేరిన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని వెంటనే మరమత్తులు చేపించి ఇటు సిబ్బంది ,అర్జీదారులు ప్రాణాలు కాపాడాలి.

## సమీకృత భవనం అవసరం:

**గడ్డం స్వామి ,సిపిఎం పట్టణ కార్యదర్శి**



భద్రాచలం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు దాదాపు అన్ని శిథిలావస్థకు చేరుకున్నాయి. పట్టణంలో ఖాళీ ప్రభుత్వ భూములు ఉన్ననేపథ్యంలో అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండే విధంగా సమీకృ త భవనం నిర్మించాలి . పూర్వం నిర్మించిన భవనాలు కావడంతో పట్టణంలో ఒక్కొటి ఒక చోట ఏర్పాటు చేశారు. దీంతో ప్రజలు తమ సమస్యలను పరిష్కారం కోసం తిరిగేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఉన్నతాధికారులు ఆ దిశగా ఆలోచన చేసి అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండే విధంగా సమీకృత భవనం నిర్మాణం చేయాలి .

## మావోయిస్టుల డంప్ స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి...)




దరేలి, బోటెలంక, మార్కన్ గూడ చుట్టుపక్కల ఉన్న అటవీ-కొండలకు బయలుదేరింది. ఆపరేషన్ సమయంలో, నక్సలైట్లు దాచిపెట్టిన డంప్ మెటీరియల్ కోయిమెంట అటవీ-కొండలో కనుగొనబడింది, దానిని సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆయుధాలు దేశీయంగా తయారు చేసిన రైఫిల్స్, బిజిఎల్ లాంచర్లు, పేలుడు పరికరాలు, పెద్ద సంఖ్యలో ఇనుప క్లాంప్ లు మరియు ఇనుప ప్లేట్లు ఉన్నాయి. సైనికులకు హాని కలిగించడానికి నక్సలైట్లు ఈ పదార్థాలను ఉపయోగించాలని ప్లాన్ చేశారని, అయితే వాటిని సకాలంలో స్వాధీనం చేసుకోవడం ద్వారా వారి కుట్రను భగ్నం చేశామని భద్రతా దళాలు చెబుతున్నాయి.స్వాధీనం చేసుకున్న ఆయుధాలు దేశీయంగా తయారు చేసిన రైఫిల్, బిజిఎల్ లాంచర్, బిజిఎల్ లాంచర్ బారెల్, విరిగిన యుఎవి నేత్రా ప్రొపెల్లర్, ఎలక్ట్రిక్ హోల్డర్ వెల్డింగ్, బెంచ్ వైస్, స్టీల్ పైపు, ఇనుప రాడ్, ఇనుప బేస్ ప్లేట్, పోల్ యాంగ్లర్ ఐరన్ క్లాంప్, గ్రౌండ్ సపోర్టర్, ఇనుప క్లాంప్ లు, ఇనుప క్లాంప్ లు, ఇనుప టి-టైప్ క్లాంప్ లు, బ్లాక్ యూనిఫాం, మందుగుండు సామగ్రి పౌచ్, విరిగిన ఇన్వర్టర్ బ్యాటరీ కేసింగ్, ఎలక్ట్రిక్ వైర్, ఎలక్ట్రిక్ ఎక్స్ టెన్షన్ బోర్డును స్వాధీనం చేసుకున్నారు.ఈ ఆపరేషన్ తర్వాత, సైనికులందరూ సురక్షితంగా శిబిరానికి తిరిగి వచ్చారు అని నక్సలైట్ల పై భవిష్యత్తులో ఇటువంటి ఆపరేషన్లు కొనసాగుతాయని భద్రతా దళాలు తెలిపాయి.

# ఆదివాసీ సంక్షేమ పరిషత్ నూతన కమిటీ ఎన్నిక



**చర్ల, ఆగష్టు 24(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో ఆదివారం ఆర్ కొత్త గూడెం పంచాయతీ పరిధిలో ఆదివాసి సంక్షేమ పరిషత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ సెక్రెటరీ సోందె మల్లుదొర అధ్యక్షనలో సమావేశం ఏర్పాటుచేశారు .ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ములుగు జిల్లా కన్వీనర్ పరిష్క సతీష్ ఏటిపి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ సవలం వీరాస్వామి ఏ వీ ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూప నాగేశ్వరావు పాల్గొని మండల నూతన కమిటీ ని ఎన్నుకోవటం జరిగింది .ఆదివాసి సంక్షేమ పరిషత్ చర్ల మండల అధ్యక్షుడిగా కంగాల అభిరామ్. ప్రధాన కార్యదర్శిగా శ్యామల గోవిందు . గౌరవ అధ్యక్షులు కారం సుధాకర్. ఉపాధ్యక్షులు కొమరం సమ్మయ్య. కోశాధికారి సోయం నరసింహారావు. కార్యదర్శులుగా కాకా నరసింహారావు. వర్షా సూరిబాబు. గౌరవ సలహాదారులుగా నూప రమేష్. తుర్రం రాజు. సహాయ కార్యదర్శిగా తెల్లం వినయ్. శ్యామల రామకృష్ణ లు ఎన్ని కయ్యారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఆదివాసి హక్కుల కోసం ఆదివాసుల పరిరక్షణ కోసం ముందుండాలని అన్నారు చర్ల మండలంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో చర్ల మండల కమిటీ లేక ఉద్యమం కుంటు పడే విధంగా కనబడుతుంది అని అన్నారు. అధికారులు అవకాశంగ చేసుకొని ఆదివాసి చట్టాలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రాంతంలో పూర్తిస్థాయిలో వనరులపై సర్వహక్కులు కలిగి ఉన్న ఆదివాసి బిడ్డల జీవితాలు చెట్లు చేల మధ్యలోనే గడిచిపోతున్నది అని అన్నారు . అధికారులు ఆదివాసీలను చిన్న చూపు చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన ఆదివాసులకు ఒరిగింది ఏమీ లేదని అంత శూన్యమే అని కనుక మన హక్కుల కోసం మన ఫలాల కోసం మనమే ఉద్యమానికి సిద్ధం కావాలని ప్రతి ఒక్కరు ప్రశ్నించే గొంతుక గా నిలవాలని ఈ నూతన కమిటీ ఆదివాసి ప్రజల సమస్యల కోసం ముందడిగేస్తూ పనిచేయాలని కోరారు .ఈ సమావేశ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మోడెం విజయరామ్ వెంకటాపురం మండల ప్రధాన కార్యదర్శి తాటి రాంబాబు దుమ్ముగూడెం మండల నాయకులు బానిస రామారావు ఇరపా రాంబాబు ఆదివాసి యువత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాల సమితి సబర్డి నేట్ అధ్యక్షులుగా విజయ్



**చంద్రుగొండ,ఆగష్టు 24(ప్రజా జ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ సమితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల అధ్యక్షుడిగా కె విజయ్ కుమార్ ను ఎన్నుకొన్నారు. ఆదివారం సుజాతనగర్ లో చంద్రుగొండ అన్నపురెడ్డిపల్లి సుజాతనగర్ జూలూరుపాడు మండలాల్లో జిల్లా పరిషత్ పాఠశాలలో సబర్డినేట్లుగా పనిచేసే వారితో జిల్లా అధ్యక్షులు పులికంటి వెంకటేశ్వర్లు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సబార్డినేట్ కె విజయకుమార్ను అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. వారితోపాటు అసోసియేట్ అధ్యక్షులుగా కే రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా కే లక్ష్మి నర్సు, ప్రధాన కార్యదర్శి కరుణాకర్,సహాయ కార్యదర్శిగా భూక్య శేషమ్మ, కోశాధికారిగా జమలయ్య, కో ఆప్షన్ సభ్యులుగా ఎండి మైబూబ్, ఎస్ కే హమీద్, మహిళా అధ్యక్షురాలుగా లక్ష్మి లను ఎన్నుకున్నారు.

## ఆదివాసీ యువతిపై అత్యాచారం?

- **ఆటోలో వెళుతుండగా ఘటన**

**భద్రాచలం, ఆగష్టు 24,ప్రజాజ్యోతి :** ఆదివాసీ యువతిపై అత్యాచారం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం ఏడుగురాలపల్లికి చెందిన ఓ 17 ఏళ్ల యువతి శుక్రవారం ఉదయం ఓ టాటామ్యాజిక్(ఆటో) లో చత్తీస్గఢ్ లోని ఆమె బంధువుల ఇంటికి వెళుతుండగా ఆటోలో ఉన్న ఇద్దరు యువకులతో పాటు ఆటో డ్రైవర్ ఆ యువతికి మాయమాటలు చెప్పి మారకద్రవ్యాన్ని సేవింపచేసి స్పృహ కోల్పోయాక ఆ యువతిని దారుణంగా అత్యాచారం చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. అనంతరం ఆ యువతిని రాత్రి వరకు ఆటోలో తిప్పుతూ భద్రాచలం చేరుకుని ఆ తర్వాత పాల్వంచ మండలంలోని పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద మత్తులో ఉన్న యువతిని వదిలేసి పరారైనట్లు తెలిసింది. యువతికి మెలకువ వచ్చాక అటువైపుగా తిరుగుతుండగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి సమాచారం ఇచ్చి వారి సంరక్షణలో ఉంచారు. ఆ యువతి చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి జరిగిన విషయాన్ని చెప్పడంతో పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేయడంతో పాటు యువతి తల్లిదండ్రులకు జరిగిన విషయాన్ని తెలిపారు. ప్రస్తుతం ఈ సంఘటనకు సంబంధించి ఆ యువతి పూర్తిస్థాయిలో సమాచారం ఇవ్వడంలేదని పోలీసులు చెబుతున్నారు. పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం లేకపోలేదు.

## నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్



**భద్రాచలం, ఆగస్టు 24,ప్రజాజ్యోతి :** భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం తెలిపారు. ఈ గిరిజన దర్బార్ ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరుగుతుందని, అన్నిశాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. గిరిజనులు వారి సమస్యలకు సంబంధించి అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందించాలని తెలిపారు.

## వరద గోదావరిలో కొట్టుకుపోతున్న గేదెను కాపాడిన ఎన్డీఆర్ఎఫ్ బృందం



**భద్రాచలం,ఆగష్టు 24,ప్రజాజ్యోతి :** గోదావరి నదికి వరదలు పోటెత్తిన నేపథ్యంలో వరదల్లో కొట్టుకుపోతున్న గేదెను ఎన్డీఆర్ఎఫ్ బృందం, స్థానిక ఈతగాడు ప్రసాద్ కలిసి కాపాడారు. ప్రస్తుతం ఆ గేదె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు .వివరాల్లోకి వెళ్తే, భద్రాచలం వద్ద గోదావరిలో వరద ఉధృతి అధికంగా ఉంది. ఈ క్రమంలో వరద ప్రవాహంలో ఒక గేదె కొట్టుకుపోతుండటం గమనించిన స్థానికులు వెంటనే ఎన్డీఆర్ఎఫ్ బృందానికి సమాచారం అందించారు. దీంతో అప్రమత్తమైన ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, స్థానిక ఈతగాడు ప్రసాద్ సహాయంతో నదిలోకి దిగి దాదాపు రెండు గంటల పాటు శ్రమించి గేదెను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు.గేదె అలసిపోయి ఉన్నప్పటికీ, దాని ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని ఎన్డీఆర్ఎఫ్ అధికారులు తెలిపారు. దానికి అవసరమైన చికిత్స అందించేందుకు పశువైద్యుల కోసం ఎదురుచూస్తున్నామని పేర్కొన్నారు. గేదెను కాపాడిన ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని, స్థానిక ఈతగాడు ప్రసాద్ను స్థానికులు అభినందించారు.ఈ సంఘటన వరదల్లో ప్రాణాలను రక్షించడానికి ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, స్థానిక ప్రజల మధ్య సమన్వయం ఎంత ముఖ్యమో తెలియజేస్తుంది.

## వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై రాహూప్



**గుండాల. ప్రజా జ్యోతి 24:** గుండాల మండల కేంద్రంలో వాహనాలను ఎస్సై రహూప్. తమ సిబ్బందితో కలిసి తనిఖీ చేస్తున్న రూ ఆదివారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల్లో అనుమానాస్పదంగా వెళ్తున్న వివిధ వాహనాలను ఆపి వివరాలు అడిగి తెలుసుకుని పంపిస్తున్నారు మోటార్ సైకిల్ పై వెళుతున్న పలువురుని ఆపి సూచనలు సలహాలు జాగ్రత్తలు చెప్పి పంపిస్తున్నరూ వాహనాలు తోలే ప్రతి ఒక్కరూ మద్యం సేవించకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు

## ఆదివాసీ మహిళపై అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

- **అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)**



**భద్రాచలం టౌన్, ఆగష్టు 24(ప్రజాజ్యోతి):** చర్ల వద్ద ఆదివాసి గుత్తి కోయ మహిళ పై మత్తుమందు ఇచ్చి అత్యాచారం చేసిన దుండగులపై కఠినమైన చర్యలు చేపట్టాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి సీతాలక్ష్మి, మందలపు జ్యోతి లు డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం నాదెళ్ల లీలావతి అధ్యక్షతన జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ పొట్టకూటి కోసం పనులు వెతుక్కుంటూ చత్తీస్గడ్ నుంచి చర్ల ప్రాంతానికి వచ్చిన ఆదివాసీ గుత్తి కోయ మహిళ అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొందరు ఆటో డ్రైవర్లు సామూహిక అత్యాచారం చేసినట్లుగా వస్తున్న వార్తలపై పోలీసు అధికారులు వేగవంతంగా విచారణ చేసి అందుకు సంబంధించిన నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని వారు ప్రభుత్వాన్ని అధికారులను విజ్ఞప్తి చేశారు. సమాజంలో మహిళల పై కామాంధుల దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని ఈ దాడులు అరికట్టేందుకు నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.. లైంగిక వేధింపులకు గురైన ఆదివాసి గుత్తి కోయ మహిళ సంరక్షణ బాధ్యత పూర్తిగా ప్రభుత్వం తీసుకోవాలని, ఆమెను వారి కుటుంబ సభ్యులకు చేరే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.. ఈ సమావేశంలో ఐద్వా పట్టణ కమిటీ సభ్యులు ఉస్తెల జ్యోతి, సుబ్బలక్ష్మి, జి నాగలక్ష్మి,కనక శ్రీ, డి.నాగలక్ష్మి, కే. రాదా,జి గణపతమ్మ,సరోజినీ హలేమా పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారణకై తెలంగాణ విద్యార్థి పోరు బాట యాత్ర

- **పి డి ఎస్ యు నేతలు మునిగేలా శివ ప్రశాంత్,బి. సాయికుమార్**

**భద్రాచలం టౌన్, ఆగష్టు 24(ప్రజాజ్యోతి):** విద్యారంగ సమస్యల పరిష్కారణకై తెలంగాణ విద్యార్థి పోరు బాట యాత్ర ప్రారంభిస్తున్నామని పి డి ఎస్ యు నేతలు మునిగేలా శివ ప్రశాంత్,బి. సాయికుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడం వలన ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థల్లో లక్షల రూపాయల వసూలు చేస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు, కళాశాలలను నడిపిస్తున్న ,ఫీజులు దోపిడీ చేస్తున్న ప్రభుత్వాలు అడ్డుకట్ట వేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు లేక టీచర్ పోస్టుల ఖాళీల మూలాన విద్య వ్యవస్థ కుంటుపడుతున్నది అన్నారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరారు. విద్య బాగు కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి 7 శాతానికి మించి బడ్జెట్ కేటాయించకపోవడం మూలాన ప్రభుత్వ విద్యా వ్యవస్థ గాడి తప్పింది అన్నారు. వెంటనే విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియమించకుండా కాలయాపన చేస్తూ 500 పైగా ఎంఈఓ,28 డిఇఓ పోస్టుల ఖాళీలల మూలాన క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసే విద్య అధికారులు లేకపోవడం వల్ల గురుకులాలలు, సంక్షేమ హాస్టల్లో నిత్యం విద్యార్థులు కల్తీ ఆహారంతో అస్వస్థకు గురవుతున్నారని వాపోయారు.అలాగే విద్య ప్రమాణాలు దెబ్బతింటున్నాయి అని అన్నారు. రాష్ట్రంలో 8000 కోట్ల రూపాయల పెండింగ్ ఫీజు విడుదల చేయకపోవడం వలన విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని అన్నారు. తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు భద్రాచలం డివిజన్ అధ్యక్షులు రామ్ చరణ్ డివిజన్ నాయకులు పవన్ కళ్యాణ్, ఓసు శ్రావణి, భుఖ్య మనీ భార్గవి, గూగుల్ విష్ణువర్ధన్, షేక్ అబ్దుల్ గని, గండిపల్లి సంధ్య తదితరులు పాల్గొన్నారు.



# హరితవనాలు ప్లాంటేషన్లు తనిఖీ చేసిన సిసిఎఫ్



**గుండాల ప్రజా జ్యోతి 24:** గుండాల మండలంలోని వివిధ హరితవనాలను ప్లాంటేషన్లను సిసిఎఫ్ బీమా నాయక్ తనిఖీ చేశారు ఆదివారం మండలంలోని శెట్టిపల్లి సాయనపల్లి పాలగూడెం హరితవనాలతో పాటు ప్లాంటేషన్లను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఫారెస్ట్ సిబ్బందితో అయినా మాట్లాడారు తగు సూచనలు సలహాలు ఇచ్చారు ప్లాంటేషన్లను కాపాడాలని హరితవాహనాలను ఎప్పటికప్పుడు సందర్శిస్తూ ఉండాలన్నారు అడవులలో జంతువుల వేట జరగకుండా సిబ్బంది దృష్టి పెట్టాలని జంతువులకు అడవులలో నీళ్లతోట్లను శుభ్రంగా ఉంచాలని ఎల్లప్పుడూ నీటి ఏర్పాట్లను చూడాలన్నారు అడవులు నరికివేతకు గురికాకుండా చూస్తూ ఉండాలన్నారు మొక్కలను నిత్యం కాపాడుకోవాలని సూచించారు సిసిఎఫ్ వెంట డియఫ్ఓ కృష్ణగౌడ్ ఎఫ్ డి ఓ కర్ణాకర చారి ఎఫ్ఆర్ఓ నరసింహారావు ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు



**పాల్వంచ(రూరల్),ఆగష్టు 22,ప్రజా జ్యోతి:** కనకదుర్గ దేవస్థానము(పెద్దమ్మ గుడి)ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. దర్శనం అనంతరం భక్తులందరూ తీర్ధ ప్రసాదములను స్వీకరించారు.భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు,ఉచిత పులిహోర ప్రసాద వితరణ,మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి,పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వర రావు,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన మహంకాళి



**బూర్గంపహాడ్,ఆగస్టు24,(ప్రజా జ్యోతి):** రాష్ట్ర రోడ్డు,రవాణా, బిసి సామాజిక వర్గ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు మహంకాళి రామారావు హైదరాబాదులో జూబ్లీహిల్స్ గల తన స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్ప గుచ్చం తో సత్కరించి భద్రాచలంలో కొలువున్న భద్రాద్రి రామయ్య ప్రసాదం, అక్షింతలు అందజేశారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు నిర్ణయించిన 42% రిజర్వేషన్లపై చర్చించారు. బీసీల రిజర్వేషన్ల సాధనకై బిసి మంత్రులు పోరాడి సాధించాలని కోరారు.జరుగబోయే స్థానిక ఎన్నికలలో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు టి.ఆర్ చందర్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు విద్యార్థి సంఘం అధ్యక్షులు బండారు రాజు, ఉపాధ్యక్షులు చిప్పారాజు బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామీకకరణ వల్ల ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి





**పాల్వంచ (రూరల్), ఆగష్టు 24,ప్రజా జ్యోతి:** ప్రభుత్వాలు ఆ దిళగా ముందు కెల్లాలి.పారిశ్రామీకకరణ వల్ల ఉద్యోగ ఉపాధి అవకాశలు మెరుగుపడతాయని,ప్రభుత్వాలు ఆ దిశగా ముందుకెల్లినపుడే జీడిపి రేటు స్థాయి పెరుగుతుందని వక్తలు వెల్లడించారు.ఆదివారం బహజన ఐక్య వేదిక ఆధ్వర్యంలో కొమురం భీం హాల్లో పారిశ్రామిక విధానం – ఉద్యోగాలు–ఉపాధి మార్గాల కల్పన అనే అంశంపై సెమినార్ నిర్వహించారు.ఈ సెమినార్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ వేముల కామేశ్వర్ రావు,సింగరేణి మాజీ జీ.యం శనగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పారిశ్రామిక విధానం 1948,1956, 1981 వరకు జరిగిన పరిణామాలను విశిధీకరించారు.ప్రస్తుతం సరళీకర ణ , ప్రవేటీక ర ణ , గ్లోబ లైజేష న్ గురించి వివరించారు.ప్రస్తుతం పరిస్థితుల్లో పరిశ్రమలు నెలకొల్పకపోవడం వల్ల జరిగే నష్టాలను తెలిపారు.పరిశ్రమలను ప్రభుత్వ నెలకొల్పడం,అనఃతరం ప్రవేట్,ప్రభుత్వ భాగస్వామ్యం లో పరిశ్రమలను స్థాపించడం వల్ల జరిగిన పరిణామాలను,గ్లొబలైజేషన్ లో జరిగే లాభ, నష్టాలను విపులంగా వివరించారు.ప్రస్తుతం పారిశ్రామలు లేకపోవడం వల్ల ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక యువత కు జరిగే నష్టాలను గురించి తెలిపారు.ఐ.ఐ.టి రంగంలో కూడా ఉద్యోగ అవకాశలు లేకపోవడం వల్ల యువతలో నైరాశ్యం నెలకొని ఆత్మహత్యలకు దారి తీస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పాల్వంచ ఒకప్పుడు రాష్ట్రంలో పారిశ్రామిక ప్రాంతంగా పేరుగాయించిందని,కాని నేడు పరిశ్రమలు లేక దిక్కు తోచని స్థితిలో స్థానిక ప్రజలు కొట్టుమిట్టుడాతున్నారని ఆవేదన చెందారు.పాల్వంచలో కేటీపీయస్ లో 800 మెగా వాట్ల విద్యుత్ కేంద్రాన్ని స్థాపించాలని తద్వారా ఉధ్యోగ అవకాశాలు మెరుగు పడతాయని తెలిపారు.ప్రభుత్వాలు పరిశ్రమలను నెలకొల్పాలని,పరిశ్రమల్లో ప్రవేట్ రంగ ప్రాధాన్యతను తగ్గించాలని కోరారు.బహుజన ఐక్య వేదిక అధ్యక్షుడు శ్రీపాద సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సెమినార్ లో కన్వీనర్ బరగడి దేవదానం,ప్రధాన కార్యదర్శి శనగ రామచందర్ రావు,మల్లెల రామనాధం,రేగళ్ల శ్రీను, మంజూర్,హుస్సేన్, రషీద్,బుడగం నాగేశ్వరావు, సుగుణారావు,రెంటాల వెంకట్, కాంతారావు,గుర్రం లక్ష్మయ్య,నిమ్మల రాంబాబు, తాళ్లూరి సత్య నారాయణ,పెనక రాంబాబు,నీలం భాస్కర్,దాసరి రమేష్,కూరపాటి దాసు,కందుల పాపయ్య,కుడికాల ఆంజనేయులు,అజీజ్,పూనెం నాగేశ్వ రావు,మరపొంగు రాములు,బోడ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

- **తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు**

**అశ్వారావు పేట, ఆగస్టు 24, ప్రజాజ్యోతి:** మున్సిపాలిటీ పరిధిలోని రామాలయం దగ్గరలో నివాసం ఉంటున్న వివాహిత మహిళా అనుమానాస్పదంగా మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం కల్లూరు మండలంలోని ఖాన్ ఖాన్ పేటకు గ్రామానికి చెందిన పూల నరేష్ బాబు(32సం)కు మృతురాలు లక్ష్మీ ప్రసన్నతో 10 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి మూడు సంవత్సరాల వయసు గల ఒక పాప, గత కొంతకాలంగా వీరి వైవాహిక జీవితంలో గొడవలు జరుగుతూ ఉండడంతో 3 సంవత్సరాల క్రితం అశ్వారావుపేటలో నరేష్ అక్క, బావ అయిన దాసరి విజయలక్ష్మి శ్రీనివాస్ ఇంట్లో నివాసం ఉంటున్నారు.ఈ క్రమంలో 23వ తేదీ శనివారం మృతురాలు ఇంట్లో ఇంటి పని చేస్తుండగా జారిపడి తీవ్ర గాయాలయ్యాయని రాజమండ్రి కిమ్స్ హాస్పిటల్ కు తీసుకెళ్తున్నామని మృతురాలి భర్త నరేష్ బాబు తల్లిదండ్రులకు సమాచారం అందించారు. తల్లిదండ్రులు వెంటనే రాజమండ్రి లోని కిమ్స్ హాస్పిటల్ కి వెళ్లి మృతురాలిని చూడగా ఆమె వెంటిలేటర్ పై ఉండటం, శరీరంపై తీవ్రగాయాలు ఉండటం గమనించారు. లక్ష్మీ ప్రసన్న వైద్యం పొందుతూ ఆదివారం ఉదయం సుమారు 8 గంటలకు మృతి చెందింది. మృతురాలి మరణం పై తండ్రి ముదిగొండ వెంకటేశ్వర రావు, భర్త నరేష్ అతని అక్క, బావలపై అనుమానం ఉందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న ఎస్ ఐ యాయాతిరాజు లక్ష్మీ ప్రసన్న మృతి పై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నేడు ప్రజావాణి కార్యక్రమం



**పాల్వంచ(రూరల్),ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ లో ఈ రోజు కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు.ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు.ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఆశా వర్కర్ల ధర్నాను జయప్రదం చేయండి

- **సిఐటియు జిల్లా కోశాధికారి జి పద్మ**

**చర్ల, ఆగష్టు 24(ప్రజా జ్యోతి ):** చర్ల మండలం లో ఆదివారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) చర్ల మండల మహాసభ కార్యక్రమం చర్ల స్థానిక కార్యాలయం జరిగినది.ఈ సందర్భగా అధ్యక్షులు వరలక్ష్మి కార్యదర్శి సుజాత కోశాధికారి చంద్రకళ తో 14 మంది కమిటి సభ్యులను ఎన్నుకోవడం జరిగినది. ఉష రాణి అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా కోశాధికారి పద్మ మాట్లాడుతు ఆశా వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ప్రకారం 18 వేల రూపాయల ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని,ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రమాద బీమ సౌకర్యం కల్పించాలని ఏయెన్ సి ,టార్గెట్లను రద్దు చేయాలని సబ్ సెంటర్ డ్యూటీలు వేయవద్దు అని డిమాండ్ చేశారు .ఈ సమస్యల పరిష్కారం చేయాలని ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపులో ఆగస్టు



25న జరిగే కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాగమణి, సూర్యకాంతం, దేవయాని ,విజయ రాణి, సుశీల, ముత్యాలక్క, కుమారి కనక , తదితరులు పాల్గొన్నారు.

# గుంపెన గూడెం సమస్యలు పరిష్కరించాలి

- **సిపిఐ(ఎం) మండల కార్యదర్శి మచ్చ రామారావు**





**చర్ల, ఆగష్టు 24(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో ని గుంపెన గూడెంలో ఎంతోకాలంగా స్థానిక సమస్యలు పరిష్కారానికి నోచుకోవటంలేదు అని గుంపెనగూడం సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు సూచించారు. ప్రధాన రహదారికి పక్కన ఉన్న గుంపెన గూడెం గ్రామంకి ఇప్పటికీ మౌలిక వసతులు అందుబాటులోకి రావట్లేదని ఆయన విమర్శించారు. గ్రామమంతా మురుకు కూపాల ఎక్కడికి అక్కడ మురికి పేరుకుపోయి డ్రైనేజీ వ్యవస్థ లేక దోమలు ఈగల తో సీజనల్ వ్యాధులకు దారితీస్తూ ఉంటే సంబంధిత కార్యదర్శి, ఎంపీఓ పట్టించుకోవటం లేదు అని మండిపడ్డారు. వెంటనే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి సమస్యలను పరిష్కరించకపోతే దశల వారి పోరాటాలు తప్పవని ఆయన హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పొడుపు గంటి సమ్మక్క, భీమగొని నవీన్, పార్టీ సభ్యులు పాయం రమాదేవి, మల్లారం నరసింహారావు పాయం వెంకటేశ్వర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రహదారిపై వాహన తనిఖీ

- వాహన తనిఖీ నిర్వహించిన ఎస్సై సోమేశ్వర్



**ఆళ్ళపల్లి. ఆగస్టు24 ప్రజాజ్యోతి:** ఆళ్ళపల్లి స్థానిక ఎస్ ఐ ప్రమాదల నియంత్రణ లక్ష్యంగా వాహన తనిఖీలు ఎస్సై సోమేశ్వర్. రహదారిపై వాహనాల తనిఖీ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు అడ్డుకట్ట వెయ్యడానికి ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి, మెరుగైన సేవలు అందించే ఉద్దేశంతో ఆకస్మికంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహన తనిఖీలు చేయడం జరిగిందన్నారు. ప్రజలు రోడ్డు భద్రత నియమాలను, వాహన చట్టా లను తప్పనిసరిగా పాటించాలన్నారు. ద్వి చక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కార్లలో ప్రయా ణించే వారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు.వాహన దారులు సంబంధిత ధ్రువపత్రాలను కలిగి ఉండా లన్నారు. సరైన ధ్రువీకరణ పత్రాలులేని వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహానాలను నడపరాదని,ద్విచక్ర వాహానాలపై త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్లకు తల్లి తండ్రులు వాహానాలు ఇవ్వద్దని,పరిమితికి మించిన వేగంతో వెళ్లవద్దని సూచించారు.వారికీ జరిమానాతో పాటు శాఖపరమైన చర్యలు తప్పవని ఎస్సై సోమేశ్వర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉపేందర్. వెంకట్. కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లిలో పిడిఎస్యు నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక




**టేకులపల్లి, ఆగస్టు 24, ప్రజాజ్యోతి:** టేకులపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థి సంఘం పిడిఎస్యు (ప్రజాస్వామ్య విద్యార్థి యూనియన్) నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆగస్టు 23న పిడిఎస్యు జిల్లా కార్యదర్శి జె. గణేష్ ఆధ్వర్యంలో జరిగిన మండల మహాసభల సమావేశంలో ఈ ఎన్నికలు నిర్వహించారు.

**నూతన కమిటీ సభ్యులు:** ఈ సమావేశంలో టేకులపల్లి మండల పిడిఎస్యు నూతన కమిటీని కింది విధంగా ఎంపిక చేశారు: ★ అధ్యక్షురాలు: జి. రాజేశ్వరి ★ ఉపాధ్యక్షురాలు: బి. ఉష ★ ప్రధాన కార్యదర్శి: ఎ. లోకేష్ ★ సహాయ కార్యదర్శి: ఉపేందర్ ★ కోశాధికారి: బి. దీపిక ★ సభ్యులు: ఎన్. సాయికిరణ్, వి. తిలక్, దిలీప్, అజయ్సమస్యల పరిష్కారానికి కార్యాచరణ:నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మండలంలోని విద్యాసంస్థల్లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఒక నూతన కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ఈ ప్రణాళికను ఆగస్టు 23న జరిగిన పిడిఎస్యు మహాసభల్లో ఆమోదించారు. విద్యార్థుల సమస్యలైన మౌలిక సదుపాయాల కొరత, అధ్యాపకుల నియామకాలు, విద్యా రుసుములలో వ్యత్యాసం వంటి అంశాలపై నూతన కమిటీ పోరాటం చేయనుంది. ఈ నూతన కార్యవర్గం విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని పిడిఎస్యు జిల్లా కార్యదర్శి జె. గణేష్ తెలిపారు.

## టేకులపల్లిలో గౌడ సంఘం వన భోజనాలు

- ఐక్యత, స్నేహానికి ప్రతీక



**టేకులపల్లి, ఆగస్టు 24, ప్రజాజ్యోతి:** శ్రావణ మాసం సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో టేకులపల్లిలో ఆదివారం వన భోజనాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని బొజ్జాయిగూడెం సమ్మక్క –సారక్క గద్దెల సమీపంలోని వనంలో నిర్వహించారు. కుటుంబ సభ్యులందరూ కలిసి ఒకచోట చేరి ప్రకృతితో మమేకమై ఆనందంగా గడిపారు.ఈ వన భోజనాల కార్యక్రమం కేవలం భోజనం చేయడం కోసం మాత్రమే కాకుండా, గౌడ కులస్థుల మధ్య ఐక్యతను, స్నేహాన్ని, ఆత్మీయతను పెంచుకోవడానికి ఒక వేదికగా ఉపయోగపడింది. చెట్ల నీడన వన దేవతల ఆశీస్సులతో అందరూ కలిసి భోజనం చేసి, సరదాగా మాట్లాడుకుంటూ సంతోషాన్ని పంచుకున్నారు.వన భోజనాల అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు, యువతీయువకులు పాటలు పాడి, నృత్యాలు చేసి సందడి చేశారు. ఈ కార్యక్రమాలు సభ్యులందరికీ మంచి ఉత్సాహాన్ని ఇచ్చాయి.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు చిర్రా వెంకటయ్య, గాడిపెల్లి రాములు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు సంఘంలోని అందరినీ ఏకతాటిపైకి తీసుకువస్తాయని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి సంఘాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు.ఈ వన భోజనాల్లో గౌడ సంఘం సభ్యులు శ్రీశైలం, వెంకన్నతో పాటు మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గౌడ సంఘంలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## ప్రకృతిని కాపాడదాం, మట్టి గణపతులనే పూజిద్దాం: ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

**భద్రాచలం, ఆగస్టు 24 ప్రజాజ్యోతి :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పిలుపునిచ్చారు. మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలనే పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చునని ఆయన అన్నారు. ఆదివారం నాడు భద్రాచలంలోని కుమ్మర సంఘం, శ్రీ మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా చేపట్టిన "మట్టి గణపతులనే పూజించండి" అనే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కరపత్రాన్ని ఆవిష్కరించారు.ప్రాచీన సంప్రదాయానికి ప్రతీక మట్టి గణపతులు:ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ, మన పురాణాల ప్రకారం పార్వతీదేవి తన శరీరాన్ని శుభ్రం చేసుకున్న నలుగు మట్టి నుండి వినాయకుడు ఉద్భవించారని గుర్తు చేశారు. ఈ ప్రాచీన సంప్రదాయాన్ని స్ఫూర్తిగా తీసుకుని, మనం కూడా మట్టితో చేసిన గణపతి విగ్రహాలనే పూజించాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను నివారించడం వల్ల పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని ఆయన అన్నారు. రసాయనాలు, రంగులతో కూడిన PoP విగ్రహాలు నీటిలో కరిగినప్పుడు జల వనరులు కలుషితమవుతాయని, ఇది జలచరాలకు హానికరం అని అన్నారు ."ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. మనం పర్యావరణాన్ని నిర్లక్ష్యం చేస్తే, అది ప్రళయానికి దారితీస్తుంది. భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే, మనం ఇప్పుడు పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి," అని ఎమ్మెల్యే వెంకట్రావు అన్నారు . పర్యావరణాన్ని రక్షించడం అంటే భావితరాలను సంరక్షించడమేనని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ భద్రాచలం బాధ్యులు గంగాధర వీరయ్య, భద్రాచలం కుమ్మరి సంఘం డివిజన్ నాయకులు విజ్జిగిరి రాజా కిరణ్, గంగాధర సతీష్, సద్దనపు సత్యనారాయణ, వి. నరేష్, జల్లారపు సునీల్, సగ్గం లక్ష్మణరావు, రెల్లి తాతారావు, కొలిచలం నవీన్, విజ్జిగిరి రవి తేజ తదితరులు పాల్గొన్నారు. వీరంతా మట్టి గణపతుల ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరించి, పర్యావరణహిత గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం పర్యావరణంపై ప్రజల్లో అవగాహన పెంచడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.



## భద్రాచలం వద్ద గోదావరి వరద తగ్గుముఖం




**భద్రాచలం, ఆగస్టు 24 ప్రజాజ్యోతి :** భద్రాచలం వద్ద గోదావరి నది వరద ఉద్ధృతి పూర్తిగా తగ్గి ప్రశాంతంగా ప్రవహిస్తోంది. గత నాలుగు రోజులుగా నమోదైన భారీ వరద ప్రవాహం నుంచి ఉపశమనం లభించడంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.గత నాలుగు రోజుల క్రితం, భద్రాచలం వద్ద గోదావరి నది ప్రమాదకర స్థాయిని దాటి 52.90 అడుగులతో ఉద్ధృతంగా ప్రవహించింది. ఎగువన కురిసిన భారీ వర్షాలు, అలాగే చర్ల వద్ద ఉన్న తాలిపేరు ప్రాజెక్టు నుంచి వచ్చిన వరద నీరు దీనికి ప్రధాన కారణం. వరద ఉద్ధృతి కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అయితే, ప్రస్తుతం ఎగువన వర్షాలు లేకపోవడం, తాలిపేరు నుంచి వరద ప్రవాహం తగ్గడంతో గోదావరి నది క్రమంగా శాంతించింది. దీంతో నదిలో నీటిమట్టం పూర్తిగా తగ్గి, సాధారణ ప్రవాహం కొనసాగుతోంది.ప్రస్తుతానికి వరద ముప్పు తప్పినప్పటికీ, నది తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు మళ్లీ కురిస్తే నదిలో నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని, అందుకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు.

## అన్నదానానికి వితరణ



**భద్రాచలం కల్చరల్ , ఆగస్టు 24,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో అన్నదానం నిమిత్తం ఖమ్మం బ్యాంకు కాలనీకి చెందిన భక్తులు పోట్ల వంశీకృష్ణ రూ.1,00,116లు వితరణగా అందజేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా అనంతరం అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం కల్చరల్ , ఆగస్టు 24,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు 108 స్వర్ణ పుష్పాలతో అర్చన అర్చకులు జరిపారు. అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకంలో పాల్గొన్న భక్తులు మురిసిపోయారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం, నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.